## ప్రతి ఒక్కరూ పోటీపడి విధులు నిర్వహించి రివార్డులు, అవార్డులు పొందాలి

**సిపి డా॥అనురాధ**

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
కేంద్రప్రభుత్వం ప్రకటించిన 2025 అతిఉత్కృష్ట సేవాపతకానికి ఎంపికైన త్రీటౌన్ సిఐ విద్యాసాగర్ సోమవారం సిపి కార్యాలయంలో సిపి డా॥అనురాధను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా త్రీటౌన్ సిఐ విద్యాసాగర్‌ను సిపి అభినందించారు. అనంతరం సిపి డాక్టర్ అనురాధ మాట్లాడుతూ అతిఉత్కృష్టసేవాపతకం త్వరలోనే అందజేస్తామన్నారు. ప్రతిభకనబరిచే అధికారులను, సిబ్బందిని గుర్తించి ప్రోత్సహించేలా రివార్డులు,అవార్డులు,సేవాపతకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఫంక్షనల్ వర్టికల్ వారీగా పోటీపడి విధులునిర్వహించి రివార్డులు, అవార్డులు పొందాలన్నారు. ఎలాంటి రిమార్క్ లేకుండా 25యేళ్ల సర్వీస్ పూర్తిచేసుకున్న విద్యాసాగర్ సేవా పతకానికి ఎంపికయ్యారని సిపి అనురాధ తెలిపారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## నేడు టేకూర్‌లో దూద్‌పీర్ల పండగ

**-హాజరుకానున్న ఎంపి, మాజీ మంత్రి, చైర్మన్లు**

**న్యాల్‌కల్, జూలై 7, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని టేకూర్ గ్రామంలో ఉత్సహంగా నిర్వహించే పీర్ల పండగ (దూద్‌పీర్ల పండగ వేడుక)ను పురస్కరించుకుని పీర్లను దర్శించుకునేందుకు ఈ నెల 8న మధ్యాహ్నం 12గంటలకు జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, మాజీమంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి, టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, కాంగ్రెస్ రాష్ట్రనాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి, జహీరాబాద్‌లోని ఎంపి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి శుక్లవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు, సొసైటీ చైర్మన్లు, మాజీ జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్‌లు హాజరువుతున్నట్లు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ప్రధానకార్యదర్శి కొత్తపల్లి భాస్కర్‌రెడ్డిలు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



మంత్రి వాకిటి శ్రీహరికి పూలమొక్కను అందిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
రాష్ట్ర పశుసంవర్ధక,క్రీడలు,యువజన సర్వీసులశాఖ మంత్రి వాకిటి శ్రీహరి హైదారాబాద్ నుంచి సిద్దిపేటమీదుగా కరీంనగర్‌పర్యటనకు వెళ్తున్నక్రమంలో అల్పాహారంకోసం హరితమినర్వాహోటల్ కువిచ్చేశారు. జిల్లాకలెక్టర్ హైమావతి మర్యాదపూర్వకంగాకలిసి పూలమొక్కను అందించారు.

## రెవెన్యూ పనులు పారదర్శకంగా నిర్వహించాలి

**-రికార్డులభద్రత క్రమపద్ధతిలో ఉండాలి**
**-ప్రజాసమస్యలపై జవాబుదారీతనం అవసరం**
**-కొల్చారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**




దరఖాస్తుల రిజిస్ట్రేషన్ వివరాలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**కొల్చారం, జూలై 7, ప్రభాతవార్త:**
రెవెన్యూ కార్యకలాపాలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. సోమవారం కొల్చారంమండలం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పలురికార్డులను పరిశీలించారు. మండలంలో భూసర్వేరికార్డులసర్వేపై ఆరాతీశారు. రికార్డురూమ్ పరిశీలించి రికార్డులను భద్రపరిచే విధానం అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకరెవెన్యూపాలన లక్ష్యంగా ప్రజలకుసుపరిపాలన అందించేవిధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూభారతి రెవెన్యూసదస్సులో తీసుకున్న దరఖాస్తుల రిజిస్ట్రేషన్‌ప్రక్రియ సమర్థవంతంగానిర్వహించేందుకు పరిశీలించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, రెవెన్యూసిబ్బంది నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు రైతురక్షణసమితి నాయకుల వినతి



పంటలబీమా అమలుకు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌కి వినతిపత్రం అందిస్తున్న రైతురక్షణసమితి నాయకులు

**నర్సాపూర్, జూలై 7, ప్రభాతవార్త:**
రాష్ట్రప్రభుత్వం రైతులకు పంటలబీమా పథకాన్ని అమలుచేయాలని కోరుతూ తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా రైతురక్షణసమితి నాయకులు మాట్లాడుతూ రైతులు పంటల సమయంలో అతివృష్టి, అనావృష్టిలను ఎదుర్కొంటూ పంటల్లో ఎంతో నష్టపోతున్నారన్నారు. రైతులకు కలిగిన పంటనష్టానికి పరిహారంకోసం రాష్ట్రప్రభుత్వం రైతులవిన్నపాన్ని మన్నించి ప్రధాన మంత్రి ఫసల్‌బీమాయోజన,పంటలబీమాయోజన పథకాలను వెంటనే అమలుచేయాలని కోరారు. పంటల్లో నష్టపోయిన రైతులకు పంటలబీమాపథకం వల్ల ఎంతోకొంత ఆర్థికసహాయం చేసినట్లు అవుతుందని పేర్కొంటూ పంటలబీమాపథకాన్ని అమలుచేసి రైతులను ఆదుకోవాలని జిల్లా రైతు రక్షణసమితి నాయకులు వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతురక్షణసమితి జిల్లా అధ్యక్షుడు పత్రాల యాదగౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమ్మొల్ల మైసయ్యయాదవ్, ఉపాధ్యక్షులు అంతంగారి వెంకటేశం, జిల్లా ముఖ్యసలహాదారులు మిరియాల చంద్రశేఖర్, కార్యదర్శి బోయిని రమేష్‌యాదవ్, కార్యవర్గసభ్యులు లంబ పరశురాములు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన గులాబి నేతలు...



కెటిఆర్, హరీష్‌రావుల సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

**చిన్నశంకరంపేట, జూలై 7, ప్రభాతవార్త:**
మండలంలో కాంగ్రెస్‌పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఎన్నికలసమయంలో కాంగ్రెస్‌పార్టీలో అన్నీ తానై వ్యవహరించిన కొంతమంది నేతల్లో ఆయన ఒకరు. కాని నేడు అనూహ్య పరిమాణాల నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీని వీడి సొంతపార్టీలోకి వచ్చారు. చిన్నశంకరంపేటమండలం గవ్వలపల్లికి చెందిన గంగానరేందర్ తెలంగాణ ఉద్యమ సమయంలో కీలకంగా వ్యవహరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే పద్మారెడ్డిని రెండుసార్లు గెలిపించడంలో కీలకపాత్ర వహించారు. దీంతో రామాయంపేట మార్కెట్‌కమిటీ పదవిని కట్టబెట్టారు ఎమ్మెల్యే పద్మారెడ్డి. ఆతరువాత పార్టీతోనో లేక ఎమ్మెల్యేతోనోవిభేదించి సొంతపార్టీనివీడి ఎన్నికలసమయంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు గెలుపులో తనవంతు పాత్ర పోషించారు. కాని ఆపార్టీలో ఇమడలేక మళ్లీ సొంతపార్టీ అయిన గులాబీగూటికి చేరిపోయారు. కాంగ్రెస్ పార్టీ మెదక్‌లో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ సోమవారం భాగ్యనగరంలోని బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో మాజీమంత్రులు కెటిఆర్, హరీష్‌రావు, మాజీఎమ్మెల్యే పద్మారెడ్డి, మాజీఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, రాష్ట్రనాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సమక్షంలో తిరిగి బిఆర్ఎస్ కండువాను కప్పుకున్నారు. కొర్విపల్లి మాజీసర్పంచి రంగారావుతోపాటు, మండలంలోని సుమారు 250 మందికి పైగా కార్యకర్తలతో తిరిగి బిఆర్ఎస్ పార్టీలోచేరారు. మెదక్‌పట్టణానికి చెందిన జీవన్‌రావు కూడా కాంగ్రెస్‌పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరారు. అంతకుముందు చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని అమరవీరులస్థూపంవద్ద నివాళులర్పించి భారీకాన్వాయ్‌తో భాగ్యనగరానికి బయలుదేరారు. ఇది కాంగ్రెస్‌పార్టీకి ఎదురుదెబ్బ తగిలినట్లైంది.

# అటు..ఇటు.. రంగులు మారుస్తున్న నేతలు...!!

**-ఆత్మగౌరవం పేరుతో ప్రజలను మోసంచేస్తున్న తీరు...!!**
**-నిలకడలేని నేతలే మెదక్ వెనకబాటుకు మూలం...!!**
**-ప్రమాణాల నాటకాలతో ఆలయప్రతిష్ఠకు భంగం...!!**

**సంగారెడ్డి బ్యూరో, జూలై 7, ప్రభాత వార్త:**
తమస్వార్థరాజకీయాలకోసం ఆత్మగౌరవంపేరుతో నాయకులు అవసరానికో రంగు, జెండా మారుస్తున్న తీరుచూసి ఊసరవెల్లి సిగ్గుపడేలా చేస్తున్న నాయకుల తీరుపై మెదక్ నియోజకవర్గ ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. సిద్ధాంతాలు, విలువలు పక్కనపెట్టి రోజుకోపార్టీ మారుతూ నమ్ముకున్న కార్యకర్తలను, ప్రజలను మోసంచేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారు. ఎన్నికల ముందు ఉద్యమపార్టీలో ఉద్యమకారులకు తీరనిఅన్యాయం జరిగిందని, ఆపార్టీ నాయకులవల్లే మెదక్ నియోజకవర్గం అభివృద్ధికుంటుపడిందని,నాడు కాంగ్రెస్ కండువా కప్పుకున్న నేతలు సోమవారం తెలంగాణభవన్‌సాక్షిగా తిరిగి సొంతగూటికి చేరుకున్నారు.ఆత్మగౌరవంపేరిట ప్రజల్ని మోసంచేస్తున్న తీరు ఇది. ఉన్నపార్టీలో ఇమడలేక, పార్టీ మారే ముందు ప్రతి నాయకుడు చెప్తున్న మాట "ఆత్మ గౌరవం కోసమే పార్టీ మారుతున్నాం" అని. ఆత్మ గౌరవం అంటే నాయకులకు పదవులు ఇవ్వడమా, లేదా వారి అనుచరులకు మేలు జరగడమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.సిద్ధాంతాలను పక్కనపెట్టి, స్వలాభాలు, పదవుల కోసం నేతలు పార్టీలు మారుతున్న తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

**నిలకడలేని నేతల వల్లే మెదక్ వెనుకబాటు...!**
మెదక్ నియోజకవర్గంలో ఆదినుంచి నిలకడలేని నేతలవల్లనే మెదక్‌ప్రాంతం వెనకబాటుకు కారణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. గతంలోనే కాకుండా ప్రస్తుతానికి వివిధపార్టీలలో పదవులు అనుభవిస్తున్న నిలకడలేని నేతలవల్లే మెదక్ అభివృద్ధికుంటుపడుతుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. తమప్రాంత అభివృద్ధికన్నా తమ రాజకీయ అభివృద్ధిపైన దృష్టిసారించడమే ఈ ప్రాంత వెనుకబాటుకు అసలుకారణంగా తెలుస్తుంది. వారి మనోభావాల పేరుతో మెదక్ ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బతీస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

**ప్రమాణాల పేరుతో ఆలయప్రతిష్ఠకు భంగం..!**
ఎన్నికల సమయంలో మెదక్ నియోజకవర్గం అభివృద్ధికి "ఆనేతల" అవినీతే కారణం అని నిరూపిస్తామంటూ ఏడుపాయలదుర్గమ్మ ఆలయం సాక్షిగా ప్రమాణాలు చేస్తూ.. సవాలు విసిరి రాజకీయ ప్రకంపనలు సృష్టించారు. కానీ కొన్ని పొరపాట్ల వలన పార్టీని వీడామని తిరిగి ఇప్పుడు తిరిగి ఆ నేతలవద్దకే చేరుకున్నారు. ఇలా స్వార్థ రాజకీయాల కోసం ప్రమాణాలు చేసి, ఆలయప్రతిష్ఠకి భంగం కలిగించారని పలువురు భక్తులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

**సొంతగూటికి చేరిన ఉద్యమ నాయకులు...!**
ఉద్యమకాలం నుంచి పార్టీలో పనిచేసిన తమకు సముచితస్థానం లభించలేదని, ఎన్నికల సమయంలో పార్టీని వీడిన ఉద్యమకారులు న్యాయవాది జీవన్‌రావు, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్‌లు సోమవారం తిరిగి బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. కొన్ని పొరపాటులవల్ల పార్టీని వీడామని, మార్పుపేరుతో కాంగ్రెస్‌పార్టీని నమ్మి మోసపోయాం అన్నారు. మాజీ ఎంఎల్, బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డితో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో మాజీమంత్రి హరీష్‌రావు, పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ కెటిఆర్ సమక్షంలో మరికొంతమంది నేతలు కాంగ్రెస్ పార్టీనుంచి బిఆర్ఎస్‌లో చేరారు.



# రైతుబతుకులో మట్టిపోసిన బర్దీపూర్ పీఠాధిపతి

**-కోట్లాది రూపాయల విలువగల భూమి కబ్జాకు యత్నం**
**-ఆశ్రమం నిర్మాణం పేరుతో రైతుపై దౌర్జన్యం**



న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధిత కుటుంబీకులు

**మునిపల్లి, జూలై 7, ప్రభాతవార్త:**
రెక్కాడితేగాని డొక్కాడని ఆ రైతు తన పొలంలో ఇటీవల తనకున్న రెండెకరాల పొలంలో కంది, పత్తిపంట వేసుకున్నాడు. గత వారంరోజులుగా చిరుజల్లులతో కూడిన వర్షం కురియడంతో అవి మొలకలెత్తాయి. ఇదిగమనించిన ఓ ఆశ్రమ పీఠాధిపతి ఆగ్రహోదగ్రుడయ్యాడు. ఆపంటపై మట్టిపోసి నాశనంచేయాలని తన అనుచరులను ఆజ్ఞాపించాడు. పెరిగిన మొక్కలపై జెసిబి, టిప్పర్లతో మట్టి కప్పి పంటనునాశనం చేశారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ప్రవచనాలు బోధించే పీఠాధిపతే పంటను నాశనం చేయడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. పంట మొక్కలను చంపేయడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఈసంఘటన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుధేరాచౌరస్తా సమీపంలోని 65వజాతీయరహదారి ప్రక్కన జరిగింది. వివరాలలోకి వెళ్తే, బుధేరాలోని 30సర్వే నెంబరులో గల ప్రభుత్వ భూమిని 20 సంవత్సరాల క్రితం గ్రామంలోని భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ సర్వే నెంబరులోనే అదే గ్రామానికి చెందిన కోలుకుంది సరస్వతికి రెండెకరాల భూమిని కేటాయించారు. అప్పటినుంచి వారు ఆభూమిని సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా అదే సర్వే నెంబరులో ఝరాసంగం మండలం బర్దీపూర్ ఆశ్రమానికి 1ఎకరా 30గుంటల భూమి ఇచ్చినట్టు తెలిసింది. దీనితో మహిళా డిగ్రీ కళాశాల సమీపంలోగల హనుమాన్‌మందిరం ప్రక్కన గల స్థలంలో ఆశ్రమం నిర్మించాలనే ఆలోచన పీఠాధిపతికి వచ్చింది. ఇక్కడ వేదపాఠశాల ఏర్పాటుచేయాలని భావించి మంత్రి దామోదర రాజనర్సింహచే భూమిపూజ చేయించారు. అనంతరం ప్రక్కనేగల సరస్వతి భూమిలో కడీలు పాతి కబ్జా చేశారు. తన వ్యవసాయ భూమిలోకి రావద్దని పదేపదే ప్రాధేయపడ్డా తనగోడును పట్టించుకోవడం లేదని సరస్వతి భర్త రాజలింగం ఆవేదన వ్యక్తంచేశాడు. తన భూమిలో పాతిన కడీలను తొలగించడంతో తనపై బుధేరా పోలీసు స్టేషన్‌లో కేసుపెట్టి చితకబాదారని ఆయన వాపోయారు. తన భూమిని బర్దీపూర్ ఆశ్రమ పీఠాధిపతి కబ్జా చేస్తున్నాడని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని తనకు చావే శరణ్యమని అతడు పలువురితో వెళ్లబుచ్చడం పలువురిని కలచివేసింది. 20ఏళ్లుగా తాము వ్యవసాయం చేసుకుంటున్న పొలంలోని మొక్కలపై మొరం వేసి నాశనంచేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుని తనకు న్యాయంచేయాలని సోమవారం జరిగిన ప్రజావాణిలో సరస్వతి, సరస్వతి భర్త ఫిర్యాదు చేశారు. ఇకనైనా రెవెన్యూ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

**గ్రామస్థుల సమక్షంలోనే విచారణచేస్తాం..**
**-తహసీల్దార్**
తహసీల్దార్ గంగాభవానిని వివరణ కోరగా బుధేరాలోని 30సర్వేనెంబరులో కోలుకుందె సరస్వతికి, అవధూతగిరి మహారాజ్ సతీమణి ఆనందగిరిమాతా పేర్లపై రెండెకరాల చొప్పున ప్రభుత్వభూమి కేటాయించడం జరిగిందన్నారు. అవధూతగిరి మహారాజ్ తనభూమిని ఆక్రమిస్తున్నాడని సరస్వతి ఫిర్యాదు చేశారన్నారు. కబ్జాలో ఎప్పటినుంచి ఎవరువున్నారో గ్రామస్థుల సమక్షంలో విచారణ చేపడతామన్నారు. తనపై కేసు నమోదుచేయడమేగాక పోలీసులు తనను కొట్టారని బాధితుడు రాజలింగం ఆరోపణలపై ఎస్సై రాజేష్‌నాయక్‌ను వివరణకోరగా దేవాలయ సమీపంలో కడ్డీలు చోరీచేస్తుండగా పట్టుకుని కేసు నమోదుచేశామని అతడిని తాము కొట్టలేదన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ హైమావతి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆమె జిల్లా అదనపు కలెక్టర్లు గరిమాఅగ్రవాల్, అబ్దుల్ హమీద్‌తో కలిసి ప్రజలనుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణిలోవచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి శనివారంలోగా దరఖాస్తులను పరిష్కరించి ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. అంతకుముందునిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి మంగళవారం, శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు మండలంలో పర్యటించి సానిటేషన్, ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి, వనమహోత్సవం అన్నిప్రభుత్వ ప్రధాన కార్యక్రమాల ప్రగతిని పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఎవో, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**డీజిల్‌తో ప్రజావాణికి వచ్చిన ఓ బాధితరైతు..**
భూసమస్యను పరిష్కరించాలని ఎన్నిమార్లు దరఖాస్తు పెట్టుకున్నా ఫలితం దక్కడంలేదని ఆగ్రహించిన ఓ రైతు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి డీజిల్ తీసుకొని వచ్చారు. వెంటనే విషయం గమనించిన పోలీసులు అప్రమత్తమై రైతునుంచి డీజిల్‌తీసుకొని ప్రజావాణినుంచి బయటకు తీసుకెళ్లారు. వివరాలు ఇలా ఉన్నాయి.. అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన చిలూపురి ఎల్లారెడ్డి తనకు వచ్చిన 10 ఎకరాలవ్యవసాయభూమి వివాదంలో ఉండటంతో సదరుభూమిని బ్లాక్‌లిస్టులో పెట్టారని తెలిపారు. తాను స్వంతంగా కొనుగోలు చేసిన 17ఎకరాల భూమిని సైతం బ్లాక్‌లిస్టులో పెట్టారని తెలిపారు. భూమిని బ్లాక్‌లిస్టులో పెట్టడంతో రైతుబంధుతోపాటు ప్రభుత్వపథకాలు రావడంలేదని, భూమిని బ్లాక్‌లిస్టులో పెట్టడం సరికాదని సరిచేయాలని అక్కన్నపేట తహసీల్దార్‌కు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. స్వంతంగా కొనుగోలు చేసిన భూమిని బ్లాక్‌లిస్టు నుంచి తొలగించి న్యాయం చేయాలని రైతు కోరారు.

**మహిళలు చాలా శక్తివంతులు**
**మహిళాసమాఖ్య ఆవరణలో మొక్కలునాటుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి..**



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట అర్బన్, జూలై 7, ప్రభాతవార్త:**
మహిళలు చాలా శక్తివంతులని, మహిళలు వర్తక వ్యాపారరంగంలో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు. సిద్దిపేట అర్బన్ మండలపరిధిలోని మిట్టపల్లి శివారులోగల మహిళా సమాఖ్య భవనంలో సోమవారం నిర్వహించిన ఇందిరామహిళాశక్తి సంబరాలలో ఆమెపాల్గొని వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా అధికారులతోకలిసి మొక్కలునాటారు.అనంతరం ఆమెమాట్లాడుతూ మహిళ సంపాదిస్తే, కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు.దేశజిడిపిలోమహిళలుముందు వరసలో ఉన్నారని వివరించారు. కార్యక్రమంలో జిల్లాసమాఖ్యఅధ్యక్షులు రేణుక, అదనపు డిఆర్డీఓ సుధీర్‌కుమార్, సమాఖ్యసభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ క్రీడారంగాన్ని విశ్వవ్యాప్తం చేయాలి: మంత్రులు

**-వచ్చే ఒలంపిక్స్‌లో తెలంగాణ సత్తా చాటాలి, హుస్నాబాద్‌కు స్విమ్మింగ్‌పూల్ మంజూరు చేస్తున్నాం**
**-క్రీడాశాఖమంత్రి శ్రీధర్, రవాణా, బిసిసంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




కబడ్డీ ఆడుతూ క్రీడాకారుల్లో ఉత్సాహం నింపుతున్న మంత్రులు పొన్నం, శ్రీధర్

**హుస్నాబాద్ రూరల్, జూలై 7, ప్రభాతవార్త:**
తెలంగాణ స్పోర్ట్స్‌ను విశ్వవ్యాప్తం చేయాలని రాష్ట్రక్రీడాశాఖమంత్రి వాకిటి శ్రీధర్, రాష్ట్రరవాణా, బిసిసంక్షేమశాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌లు ఆకాంక్షించారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని మినీస్టేడియాన్ని సాట్‌చైర్మన్ శివారెడ్డి, సాట్‌ఎండి సోనిబాలదేవితోకలసి సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, విద్యార్థులతో కబడ్డీ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం వనమహోత్సవం సందర్భంగా మినీస్టేడియంలో మొక్కలునాటారు.అనంతరంఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తోకలిసి మాట్లాడారు. హుస్నాబాద్‌ప్రాంతాన్ని క్రీడల అభివృద్ధి ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని, గ్రామాలలో యువత,విద్యార్థుల కోరికమేరకు ఇక్కడ స్విమ్మింగ్ పూల్‌తోపాటు ఫుట్‌బాల్‌కోర్టులు మంజూరు చేస్తామనిహామీనిచ్చారు. క్రీడాకారులకోరికమేరకు క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆమోదం తెలుపుతామన్నారు. క్రీడాకారులు ప్రభుత్వంతీసుకొచ్చిన స్పోర్ట్స్‌పాలసీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్‌యూనివర్సిటీలను ఉపయోగించుకోవాలని, ప్రజల ఆరోగ్యంకోసం ప్రతిగ్రామంలో ఓపెన్‌జిమ్‌లుఏర్పాటుచేస్తున్నామన్నారు.రాష్ట్రంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు హుస్నాబాద్‌లోనే జరిగేలాకృషిచేస్తామని, 2036లోజరిగే ఒలంపిక్స్ లో తెలంగాణ క్రీడాకారులు సత్తాచాటాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటికేక్రీడలకోసం రూ.8వందలకోట్లు కేటాయించామని గుర్తుచేశారు. క్రికెటర్ సిరాజ్‌కు డిఎస్‌పి ఉద్యోగం ఇచ్చామని వివరించారు. కార్యక్రమంలో కలెక్టర్ హైమావతి, అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్, జిల్లా గ్రంథాలయచైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీవో రాంమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, జిల్లాక్రీడలఅభివృద్ధి అధికారి వెంకటనర్సయ్య, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి, వైస్‌చైర్మన్ బంక చందుతోపాటు తదితరులు ఉన్నారు.

## హరే రామ మంత్రం అన్నదానమయం
**-ముగిసిన ఆషాఢ త్రిరాత్రోత్సవాలు**


మోదుకు విస్తరాకుల్లో సహపంక్తి భోజనం చేస్తున్న భక్తులు

**మర్కుక్, జూలై 7, (ప్రభాతవార్త):**
ప్రతి ఏటా సమయాన పర్జన్య దేవుడు కరుణించి వానలు గురియుగాక.. వానమ్మ వానమ్మ ఒక్కసారి వచ్చిపోవమ్మ.. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పాండురంగ ఆశ్రమంలో ఆషాఢి ఉత్సవ భజనల్లో భగవంతుడి మదిని తాకేలా భక్తుల హృదయాల నుంచి ఎన్నో సామాజిక సంగీతాలు వెల్లువెత్తాయ్. 94 ఆషాఢి త్రిరాత్రి ఉత్సవాలు ఆశ్రమంలో సోమవారం వైభవంగా ముగిసాయి. ఆదివారం రాత్రి అంతా భక్తి పరవశంతో భజనలు చేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు తిలకిస్తూ తొలి ఏకాదశి జాగరణను భక్తులు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. భక్తోత్సవాన్ని విజయవంతం చేసిన భక్తులందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. 95వ ఆషాఢి ఉత్సవాలను మరింత వైభవంగా వీలైనంత ప్లాస్టిక్ తగ్గించుకుంటూ నిర్వహించుకుందామని, రెట్టింపు ఉత్సాహంతో మరింత పెద్దసంఖ్యలో భక్తులు హాజరుకావాలని కోరారు. జనం ఇదే స్ఫూర్తితో క్రమశిక్షణతో ఇళ్లకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పాండురంగస్వామిని దర్శించుకున్న వంగ మహేందర్‌రెడ్డి
**మర్కుక్, జులై 7 (ప్రభాతవార్త):**
మండలపరిధిలోని పాండురంగాశ్రమంలో గల శ్రీ రుక్మిణీ సమేత పాండురంగస్వామిని సోమవారం కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కంటెస్టెడ్ వంగ మహేందర్‌రెడ్డి సిద్దిపేట జిల్లా పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి శశిధర్‌శర్మతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు ఆయనకు స్వామివారి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## జీవన ఉపాధి కరువు దగాపడ్డ కళాకారులు
**గుమ్మడిదల, జులై 7, (ప్రభాతవార్త)**
గుమ్మడిదల పురపాలక సంఘం కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద స్థానిక కళాకారులతో కలసి కవి గాయకులు నేర్నాల కిషోర్ ఉమ్మడి మెదక్ జిల్లా టిఎన్జిఓ భవన్ లో నెల 13వ తేదీన ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సీనియర్ కళాకారుల ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోయే పాటల పల్లకి పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నేర్నాల కిషోర్ మాట్లాడుతూ తెలంగాణ కలల ఖజానా కుల కర్రలకు పుట్టినిల్లు మన తెలంగాణ ఇలాంటి తెలంగాణ ప్రాంతంలో దగాపడ్డ కళాకారులు మారుమూల ప్రాంతాలలో జీవనోపాధి కరువై నలిగిపోతున్న కళాకారులకు జీవంపోసే దిశగా పాటలపల్లకి చేయూతనిస్తుందని వారు అన్నారు సంగీత సాహిత్య జానపద వాయిద్య నృత్యకళాకారులను ఒక వేదికపై తేవడమే పాటల పల్లకి ముఖ్య లక్ష్యం అని ఈ కవి గాయకులు నేర్నాల కిషోర్ ఆధ్వర్యంలో ఖిపాటల పల్లకిఖి పేరుతో 12 గంటల పాటు మూగబోయిన ఉద్యమ జానపద కళారూపాలను వెలికి తీసే విన్నుత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈనెల 13వ తేదీన మెదక్ టీఎన్జీవో భవనంలో ఉమ్మడి మెదక్ జిల్లా కళాకారులచే ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దగాపడ్డ కళాకారుల ఆటపాట కార్యక్రమం కొనసాగు తుందని ఈకార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రనలుమూలల నుండి విచ్చేస్తున్న కళాకారులు అతిరథ మహారథులు ఎందరో ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారని ఉమ్మడి మెదక్ జిల్లాలోని సిద్దిపేట మెదక్ సంగారెడ్డి జిల్లాల కళాకారులు హాజరుకావాలని వారు ఈసందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కవి గాయకులు కళాకారులు ప్రసాద్, నీరుడి సాయన్న,అల్లీపూర్ రమేష్, బొంతపల్లి ఎల్లన్న,డోలక్ రవి పాల్గొన్నారు.

## ఎన్నికలపై బిఎల్ఓలకు అవగాహన
**న్యాల్‌కల్, జూలై 7, ప్రభాతవార్త:**
ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బూత్ స్థాయి అధికారులకు, సూపర్‌వైజర్లకు సోమవారం ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రభులు, డిప్యూటీ తహసీల్దాఅన రాజిరెడ్డిలు బిఎల్ఓలకు, సూపర్‌వైజర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల రెవిన్యూ సిబ్బంది శ్యామ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, సాయన్న, ప్రకాష్, ఖాసిం, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## సంగారెడ్డి పశువైద్య శాలలో జూనోసిస్ దినోత్సవం
**సంగారెడ్డి టౌన్, జులై 7, ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని పశువైద్యశాలలో ఆదివారం జూనోసిస్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. పెంపుడు కుక్కలకు సంక్రమించే రేబీస్ వ్యాధి సోకకుండా నివారించేందుకు ఉచిత టీకా వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వసంతకుమారి ఉచిత శిబిరాన్ని ప్రారంభించి కుక్కలకు టీకాలు వేశారు. ప్రతి సంవత్సరం జులై 6న జూనోసిస్ డే ను ప్రపంచవ్యాప్తంగా జరుపు కుంటున్నట్లు డాక్టర్ వసంత్‌కుమారి పేర్కొన్నారు. జిల్లా పశుఉవైద్య శాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మునీర్ ఆహ్మద్ మాట్లాడుతూ పెంపుడు కుక్కల యజమానులు తమతమ కుక్కలకు టీకాలు వేయించుకునేందుకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరానికి చేరుకున్న 225 కుక్కలకు ఉచితగా యాంటీ రేబీస్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో జిల్లా పశురోగ నిర్ధారణ లాబోరేటరీ ఏడి డాక్టర్‌పవన్, డాక్టర్ అజిత్ చంద్ర వివిఎస్ కనకలక్ష్మి, జెవిఓ, సిబ్బంది ఉస్మాన్, శోభ, పశువైద్య విద్యార్థులు శ్రీయ, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## 30యేళ్ల పోరాటఫలితంతోనే ఎస్సి వర్గీకరణ
**-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ**
**సిద్దిపేట రూరల్, జూలై 7, ప్రభాతవార్త:**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30 యేండ్ల సుదీర్ఘపోరాట ఫలితం మూలంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని అరుంధతి మాదిగకులసంఘం నాయకులు పెర్క దర్గయ్య, పుట్ల మల్లయ్య అన్నారు. జిల్లాకేంద్రంలో సోమవారం అరుంధతిమాదిగసంఘం ఆధ్వర్యం లో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్‌నగర్‌లోని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహంవద్ద అన్నదాన, రక్తదాన కార్యక్రమం నిర్వహించ డంతో పాటు పలువురు కుల సంఘ నాయకులను శాలవాలతో ఘనంగా సత్కారించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించుకొని మాదిగలు రిజర్వేషన్ ఫలాలను అందుకుంటున్నారంటే అది మంద కృష్ణమాదిగ పోరాటఫలితమేనని తెలిపారు.వృద్దులకు, వికలాంగుల పెన్షన్, రేషన్ బియ్యం కోట పెంపు కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ చేసిన పోరాటాలను గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ 31 యేండ్ల పోరాటంలో ఎన్నో విజయాలు సాధించిందన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు నాయిని చంద్రం, రియాజుద్దీన్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా వుండాలి
**మునిపల్లి, జూన్ 7, (ప్రభాతవార్త):**
విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా వుండాలని బుదేరా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాస్ అన్నారు.సోమవారం నాడు మహిళా శిశు సంక్షేమశాఖ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బుదేరా లో భేటీ బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమంతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడుతూ విద్యార్థులు తమజీవితాలను పాడు చేసుకోవద్దన్నారు.సత్ప్రవర్తన కలిగిన విద్యార్థులు జీవితంలో ఉన్నత అవకాశాలను చేరుకోగలుగు తారన్నారు. మహిళ సాధికారత కేంద్రం ఫైనాన్స్ స్పెషలిస్ట్ పి.నర్సింలు మాట్లాడుతూ బాలల హక్కులు,మహిళలకు పోక్సో యాక్ట్ బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం సిద్ధారెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**


సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**అమీన్‌పూర్, జూలై 7, ప్రభాతవార్త:**
అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధిపథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్‌గూడ హరివిల్లుకాలనీ, ఇందిరమ్మ కాలనీలలో ఒకకోటిపదిలక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసిరోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్‌తో కలిసి మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి,మాజీ వైస్ నందారం నరసింహాగౌడ్,మాజీ ఎంపీపీ దేవానంద్ శంకుస్థాపనచేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. విలీనగ్రామాల పరిధిలో ఏర్పడుతున్న నూతన కాలనీలలో మౌలికవసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసిరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, వీధిదీపాల ఏర్పాటుకు కృషిచేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం అందించే నిధులతోపాటు సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సైతం అర్హులకు మాత్రమే అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములైనప్పుడే సత్ఫలితాలు వస్తాయని తెలిపారు. కిష్టారెడ్డిపేట పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ మీదుగా సంగమేశ్వర స్వామి దేవాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ వైస్ ఎంపిపి సునీత సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, డిఈ వెంకటరమణ, ఏఈ ప్రవీణ్, సీనియర్‌నాయకులు గోపాల్, కృష్ణ, శ్రీకాంత్, గోవింద్, కాలనీసభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**అల్లాదుర్గం కార్యాలయాలకు వెళ్లే దారి నిర్మాణానికి ఏర్పాట్లు**
## 'వార్తకు స్పందన'


దారికి అడ్డుగా ఉన్నచెట్లను తొలగిస్తున్న దృశ్యం

**అల్లాదుర్గం, జూలై 7 ప్రభాతవార్త:**
గత నెల27 వతేదిన వార్త జాతీయ దినపత్రికలో అల్లాదుర్గం అభివృద్ధికి ఆమడ దూరం.. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారే సరిగ్గాలేని వైనం.అనే శీర్షికతో వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. ఈమేరకు శుక్రవారం మండల ప్రభుత్వ ముఖ్య కార్యాలయాలకు వెళ్లే దారిని వెడల్పుతో పాటు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకుగాను చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సర్వే నిర్వహించి, అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారు. తహశీల్ధార్ కార్యాలయం, పంచాయతీ రాజ్ శాఖ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, పశు వైద్య కార్యాలయాలలతో మరి కొన్ని కార్యలయాలు రానున్నట్లు అధికారులు తెలిపారు. అనేక సమస్యలతో సతమతమవుతున్నా విషయాలను పరిగణం లోకి తీసుకోని సమస్యలను తొలగించేందుకుగాను చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## పేదల ఇంటి కల సాకారం
**జగదేవ్‌పూర్, జూలై 7, (ప్రభాతవార్త):**
కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ పథకంతో పేదల ఇంటి కల సాకారమవుతుందని చాట్లపల్లి మాజీ ఎంపిటిసి సావిత్రి నర్సింలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంమత్రి రేవంత్‌రెడ్డి పేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని, పేదలకు సన్న బియ్యం, ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కుతుందనిఅన్నారు.ఇందిరమ్మ ఇండ్లమంజూరుతో మండలంలోని పేదల ఇంటికలసాకారమవుతుందన్నారు.కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి సాయిబాబా, సిబ్బంది నర్సింలు, కాంగ్రెస్ నాయకులు బోగర్ల కొండయ్య, లబ్ధిదారులు యాదమ్మ, నాగయ్య, పాల్గొన్నారు.
ఫోటో రైటాప్ 03: జీవో కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న దృశ్యం

## పని గంటలు పెంచే జీవో దగ్ధం...
**-జీవో రద్దు చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం...**
**-సిఐటీయు నేత కె.రాజయ్య హెచ్చరిక....**
**గుమ్మడిదల, జూలై 7, (ప్రభాతవార్త):**
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి లో పని గంటలు పెంచే జీవో నెంబర్ 282 ను సిఐటియు ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్రకమిటీ సభ్యులు కె.రాజయ్య మాట్లాడుతూ ఈ జీవోను రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం పెద్ద ఎత్తున చేస్తామని ఆయన హెచ్చరిక చేశారు. పనిగంటలను10 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ బాటలో రాష్ట్ర ప్రభుత్వం నడవకూడదని పని గంటలు పెంచడానికి కార్మిక లోకం తిప్పి కొట్టాలని సిఐటియు నేత కే రాజయ్య పిలుపునిచ్చారు.ప్రస్తుతం ఉన్న రోజుకి 8 గంటల పని విధానాన్ని మారుస్తూ 10గంటలకుపెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 282 ను వెంటనే రద్దు చేయాలనీ అన్నారు,ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ జీవో యాజమాన్యాలు తమ శ్రమ దోపిడీని మరింత పెంచుకోవడానికి ఇచ్చిన ఆయుధంగా పేర్కొన్నారు.. ఈ నిర్ణయం వల్ల 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి మంగళం పాడినట్లు అయిందన్నారు.. కార్మిక వ్యతిరేకమైన ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేశారు.. పని గంటలు పెంచడానికి విత్తనం జరిగిద్దడం వల్ల కార్మికులకు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సిఐటియు నాయకులు శ్రీధర్ రావు, వెంకటేష్, నరసింహ గౌడ్, హుస్సేన్, రవి, రాందాస్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపిడివో
**కొండాపూర్, జూలై 7, (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సోమవారం ఎంపిడివో ఎం.సత్తయ్య సందర్శించి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. 44మంది ఉపాధిహామీ కూలీలు రెండు ఫారం ఫండ్స్ పనులు అద్భుతంగా చేస్తున్నారన్నారు. అలాగే గంగారం గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు.7000 మొక్కలు నర్సరీలో పెంచడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో వీరప్ప ఫీల్డ్ అసిస్టెంట్ రవి, పంచాయతీ కార్యదర్శి మంజుల పాల్గొన్నారు.

## మాట్లాడుతున్న తహసీల్దార్ మాలతి
**-ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**చిన్నశంకరంపేట, జూలై 7, ప్రభాతవార్త:**
సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మాలతి అన్నారు. సోమవారం చిన్నశంకరంపేటని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల ప్రజలు ఎవైనా సమస్యలుంటే ప్రజావానిలో ధరఖాస్తు చేసుకోవచ్చుని, అన్ని శాఖల అధికారులు, ప్రజావాణిలో పాల్గొంటారన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి వెళ్లకుండా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## హై కోర్టు న్యాయమూర్తికి సత్కారం
**చిన్నశంకరంపేట, జూలై 7, ప్రభాతవార్త:**
ఇటీవల తెలంగాణ హై కోర్టు న్యాయమూర్తిగా నియమితులైన వాకిటి రామక్రిష్టారెడ్డిని మండల పరిధి చందాపూర్‌కు చెందిన న్యాయవాది సతీష్‌గౌడ్ ఆదివారం ఆయనను భాగ్యనగరంలో కలిసి మర్యాపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జడ్జీతో కలిసి పనిచేసిన ఆఫిసుబృంద సభ్యులందరు రామక్రిష్టారెడ్డి జడ్జిగా ఎన్నిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం రామక్రిష్టారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సుధాకర్, రంజిత్ కుమార్, రాజారెడ్డి, శివారెడ్డి, రాఘవెందర్‌రెడ్డి, అభినందన్‌రెడ్డి, సతీష్‌గౌడ్, లలిత్‌లు పాల్గొన్నారు.

## పేదల పక్ష పాతి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
**-కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మల్లేష్‌గౌడ్**
**కొల్చారం, జూలై 7, ప్రభాతవార్త:**
పేదల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు. అటు అభివృద్ధి కార్యక్రమాలకు, ఇటు సంక్షేమ కార్యక్రమాలను నర్సాపూర్ నియోజకవర్గంలో ముందు వరుసలో ఉంచుతున్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి అని కొల్చారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్ అన్నారు. సోమవారం కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు ఇంటి నిర్మాణ ముఖ్య ఉద్దేశంలో భాగంగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో మల్లేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి భూమిపూజచేసి ముగ్గు పోసి ఇంటి నిర్మాణానికి మార్కౌట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించడం జరిగింది. నిరుపేదలకి పక్క ఇల్లు నిర్మించి వాళ్ల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మమత, గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నవీన్, నాయకులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ యూసుఫ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అరికల సుగుణ, చిట్యాల షేకమ్మ, మల్లేశం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపిటిసి
**గుమ్మడిదల, జూలై 7, (ప్రభాతవార్త)**
గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామంలో అనారోగ్యంతో పెద్దంగల సాయిలు ఈమధ్య కాలంలో చనిపోవడం జరిగింది. తన వంతు ఆర్థిక సహాయంగా ఆ కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, ఇట్టి సహాయాన్ని మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్ బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా కుటుంబ సభ్యులు పెద్దంగల పోచమ్మ, అందించటం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్టకాలంలో ఆదుకున్న వారే నిజమైన నాయకులని అన్నారు. ఆర్థిక సహాయం అందించిన కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పెద్దంగల మహేష్, పెద్దంగల యాదగిరి, దానోళ్ల శివరాములు, ఎర్రోళ్ళ సాయిలు, పెద్దంగాల మల్లేష్ పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ విషయంలో రాజకీయాలు వద్దు
**-పార్టీలకు అతీతంగా మండల ప్రజల ప్రయోజనమే ముఖ్యం**
**-ప్రాంతం తర్వాతే రాజకీయాలు, పార్టీలు**
**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్మల గోవర్ధన్‌రెడ్డి**


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**గుమ్మడిదల, జూలై 7, (ప్రభాతవార్త):**
డంపింగ్‌యార్డ్ విషయంలో మేము రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నామని, ప్రజల ప్రయోజనమే మాకు ముఖ్యమని డాఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్మల గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయనమాట్లాడారు. ఈ సమావేశంలో మండలపార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, నల్లవల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్, జేపీసీ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, "డంపింగ్ యార్డ్ విషయంలో మేము మొదటినుంచీ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నాం. డంపింగ్‌యార్డ్‌ను అడ్డుకునే ప్రయత్నం లోనే ప్రజలకు సమాచారం అందించాం. ప్రస్తుతం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) మద్రాసులో దాఖలైన పిటిషన్ నేడు విచారణకు వస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది," అని తెలిపారు.
"డంపింగ్ యార్డ్ విషయంలో మనమందరం కలిసికట్టుగా ఉండాలి. రాజకీయాలకు తావు లేకుండా ప్రజల హక్కులను కాపాడుకునే దిశగా సమష్టిగా పోరాటం కొనసాగించాలి," అని తెలిపారు.వాట్సాప్ గ్రూపుల్లో అనవసరమైన పోస్టులు పెడితే, ప్రజల మధ్య భిన్నాభిప్రాయాలు కలుగవచ్చని హెచ్చరిస్తూ, అందరూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, భాస్కర్, సుధాకర్ రెడ్డి, బుచ్చయ్య, ప్రకాష్, వినోద్, అంజయ్య, శంకర్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన రెపరెపలాడిన ఎమ్మార్పీఎస్ జెండాలు
**-ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
**సిద్దిపేట రూరల్/కొమురవెల్లి/బెజ్జంకి, జూలై 7,ప్రభాతవార్త:**
ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్‌తో పాటు అనుబంధ సంస్థల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ గద్దెల నిర్మాణాలు చేపట్టి జెండాలను ఆవిష్కరించారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద కృష్ణ మాదిగ జన్మదినాన్ని నిర్వహించారు.
**బెజ్జంకిలో..**
మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం 30 యేండ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ నాయకత్వంలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, సామాజి కుల సంఘాల, సీపీఐ, సీఐటియూ,ఎఐఎస్ఎఫ్ నాయకులు పర్శరాం, రాజేశం, రామచంద్రం, అశోక్, మహేందర్, లింగం, శ్రవణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.
**కొమురవెల్లిలో..**
కొమురవెల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్స వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని కొమురవెల్లిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.
**సిద్దిపేట అర్బన్‌లో...**
మండల పరిధిలోని ఆయా గ్రామాలల్లో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. లక్ష్మీదేవిపల్లి, చింతమడక తదితర గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడకలు నిర్వహించారు.

## వసతి గృహంలో వేలం పాట
**చిన్నశంకరంపేట, జూలై 7, ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో పాత ఇనుప వస్తువుల వేలం పాట నిర్వహించనున్నట్లు వార్డెన్ దర్శన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారుల అనుమతితో వసతి గృహంలోని పాత ఇనుప వస్తువులను వేలం వేస్తున్నట్లు, ఆసక్తి గలవారు ఈ నెల 10వ తేదిన వసతి గృహం ఆవరణలో ఉదయం 10:30 గంటలకు నిర్వహించే వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

## బస్టాండ్ హనుమాన్ ఆలయంలో జలప్రసాదం
**నర్సాపూర్, జూలై 7, ప్రభాతవార్త:**
నర్సాపూర్ బస్టాండ్ హనుమాన్ దేవాలయంలో సోమవారం జల ప్రసాదం(తాగునీటి) పంపిణీ సౌకర్యం పునఃప్రారంభించారు. ఈ మేరకు వేద పండితులు,ఆలయ పూజారి గౌడిచర్ల హరిప్రసాద్‌శర్మ చేతుల మీదుగా ఈజలప్రసాదం(తాగునీరు) పంపిణీ సౌకర్యం ప్రారంభించారు. ఈ జల ప్రసాద పంపిణీ తాగునీరు సౌకర్యం దేవాలయానికి వచ్చిన భక్తులకే కాకుండా రోడ్డు వెంట వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ ఆలయంలో ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.
ఈకార్యక్రమంలో వేదపండితులు ఆలయపూజారి హరిప్రసాద్‌శర్మతో పాటు ఆలయ ధర్మకర్త కుమ్మరి సంజీవ్, సదానందం, దేవ గౌడ్, శ్రీనివాస్,సాయి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ నుండి అరుణాచలానికి ప్రత్యేకబస్సు
**నర్సాపూర్, జూలై 7, ప్రభాతవార్త:**
నర్సాపూర్ ఆర్టిసి బస్ డిపో నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అరుణాచల క్షేత్రానికి ప్రత్యేకంగా బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ నుండి నాలుగు పుణ్యక్షేత్రాలు కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, కంచి,తదితర ఆలయాలమీదుగా అరుణాచలక్షేత్రానికి ఆర్టీసీబస్సులు నడుపుతున్నమన్నారు. ఈప్రాంతం నుండి అరుణాచల క్షేత్రానికి వెళ్లే యాత్రికుల కోసం ఈప్రత్యేక ఆర్టీసీబస్సును ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు ఒక్కో ప్రయాణికుడు 4 వేల రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని నర్సాపూర్ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ అన్నారు.

## ఘనంగా ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం
**చిన్నశంకరంపేట, జూలై 7, ప్రభాతవార్త:**
ఎమార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఎమార్పిఎస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నశంకరంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు విజయ్, మురళి, పోచయ్య, శంకర్, మల్లేష్‌బాబు, సత్యనారాయణ, వేణుమాధవ్,లక్ష్మణ్, స్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారంలో రేషన్‌కార్డుల కోసం 320 దరఖాస్తులు వచ్చాయి..
**-తహసీల్దార్ శ్రీనివాస్‌చారి**
**కొల్చారం, జూలై 7, ప్రభాతవార్త:**
కొత్తరేషన్‌కార్డుల కోసం 320 దరఖాస్తులు వచ్చాయని,గ్రామ స్థాయిలో ప్రాథమిక దర్యాప్తు పూర్తిచేసి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు అయ్యేలా చూస్తామని కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస్ చారి తెలిపారు. కొల్చారం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం లో తహసిల్దార్ శ్రీనివాస్‌చారి మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. పౌరసరఫరాలశాఖకు సంబంధించి 320 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు 170 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. మిగితా దరఖాస్తులను రెండు,మూడు రోజుల్లో పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేసి న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ
**చౌటకూరు, జూలై 7, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరు మండలంలోని అయా గ్రామాలతో పాటు పుల్‌కల్ మండలంలోని ఇసోజిపేట, బస్వాపూర్, మెద్దయిపేట్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యను అదుకుంటున్న విద్యార్థులకు శిక్షాణాం సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా బ్యాగుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. చౌటకూరు, పుల్‌కల్ మండలాల్లోని ఆయా పాఠశాలల్లో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులకు గత 15 సంవత్సరాలుగా స్టేషనరీ నోటు బుక్స్, విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందచేస్తూ వస్తున్నట్లు శిక్షాణం సంస్థ నిర్వాహకులు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయి మల్లికార్జున్, ప్రవీన్‌లు గుర్తు చేవారు. కార్యక్రమంలో సుభాష్ బాబు, శశిధర్, శ్రీకాంత్‌గౌడ్, గోపికృష్ణ, ఫరూఖ్ అలీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే
**కంటోన్మెంట్, జూలై 7 ప్రభాతవార్త:**
కంటోన్మెంట్ 6వవార్డు అంబేద్కర్ నగర్‌లో డ్రైనేజీ సమస్య అస్తవ్యస్తంగా ఉందని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం తుకారాంగేట్‌లోని ఆయన నివాసంలో బస్తీవాసులు కలిసి అక్కడ నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. అందుకు ఆయన స్పందిస్తూ అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ఎంచుకొని ముందుకు సాగుతున్నామన్నారు.

## పాండురంగ స్వామి ఆలయంలో పూజలు...
**అడ్డగుట్ట, జూలై 7 ప్రభాతవార్త:**
ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సోమవారం సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్‌లోని శ్రీపాండురంగ విఠలేశ్వర వెంకటాద్రి స్వామి దేవాలయంలో జరిగిన బ్రహ్మోత్సవ ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లాడి గౌరిశంకర్, ఈఓ సత్యనారాయణ, ధర్మకర్తలు నందికంటి రవి, కీర్తివివేష్, కె.శ్రీను, పరమేశ్వరీ, ఎక్స్ ఆఫిసియో మెంబర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించి వేద పండితులతో ఆశీర్వచనం చేశారు.

## పాండురంగస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



పాండురంగస్వామికి హారతి ఇస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:**
ఆశాఢమాసం ద్వాదశిపర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణం లోని రుక్మిణీసమేత పాండురంగస్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పూజాకార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు పాల్గొని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజాకార్య క్రమాలకు హాజరైన ఎమ్మెల్యేను ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు జెజుగం రాజ్ గోపాల్, ప్రధాన కార్యదర్శి నామ రవికిరణ్, కోశాధికారి అల్లాడి కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయం మాజీచైర్మన్ నీల వెంకటేశం, మగుడంపల్లి, ఝరాసంగం, కోహీర్ మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, సంజీవరెడ్డి, వెంకటేశం, నర్సింలు, ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండిమోహన్, పట్టణ అధ్యక్షులు వివప్ప, మాజీ పట్టణ అధ్యక్షులు మోహిద్దిన్, యువ నాయకులు మిథున్‌రాజ్, చిన్నరెడ్డి, రాజేందర్‌రెడ్డి, దీపక్, రాథోడ్ భీమ్‌రావ్‌నాయక్, మోహన్‌చౌహాన్, విజయ్‌రాథోడ్ పాల్గొన్నారు

## చౌటకూరులో ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ



చౌటకూరులో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**చౌటకూరు, జూలై 7, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులో సోమవారం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైసగళ్ల బుచ్చేంద్రమాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 31వ అవిర్భావ దినోత్సవంతోపాటు మంద కృష్ణమాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని జెండాను ఆవిష్కరించి నోటిని తీపిచేసుకుని వేడుకలను ఘనంగా జరుపు కున్నామన్నారు. కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ఎర్రోళ్ల రమేష్‌మాదిగ, నాయకులు గందగల్ల మీరయ్యమాదిగ, నల్లోల ప్రవీణ్ కుమార్‌మాదిగ, కృష్ణమాదిగ, సాయిబాబామాదిగ, ఎర్రోల్ల రమేష్‌మాదిగ, అశోక్‌మాదిగ, చక్రపాణిమాదిగ, శివకుమార్‌మాదిగ పాల్గొన్నారు.

## వాహనదారులు సకాలంలో టాక్స్‌లు చెల్లించాలి

-ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేస్తాం
ఉమ్మడిజిల్లా డిప్యూటీ రవాణాశాఖ అధికారి వెంకటరమణ



డిప్యూటీ రవాణాశాఖ అధికారికి పూలమొక్కను అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, జూలై 7, ప్రభాతవార్త:**
ఉమ్మడిజిల్లాలో రవాణాశాఖాపరంగా ప్రజలకు మెరుగైనసేవలు అంది స్తున్నామని మెదక్ ఉమ్మడిజిల్లా డిప్యూటీ రవాణాశాఖాధికారి వెంకటరమణ తెలిపారు. జిల్లాకేంద్రంలోని రవాణాశాఖకార్యాలయాన్ని సోమవారం సంద ర్శించి అధికారులకు, సిబ్బందికి పలుసూచనలుచేసి మాట్లాడారు. వాహన దారులు సకాలంలో టాక్స్‌లుచెల్లించాలన్నారు. ఫిట్‌నెస్‌లేని స్కూల్‌బస్సు లను సీజ్ చేస్తామన్నారు. వినియోగదారులు మధ్యవర్తులను ఆశ్రయించ కుండా నేరుగా కార్యాలయంలో సేవలు పొందాలన్నారు. ఉమ్మడిజిల్లాలో స్పెషల్‌డ్రైవ్‌కింద స్కూల్‌బస్సులను తనిఖీచేయడం జరుగుతుందన్నారు. నిబంధనలకువిరుద్ధంగా వాహనాల్లో ఎక్కువమందిని తీసుకెళ్తే శాఖాపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి రవాణాశాఖ అధికారి లక్ష్మణ్, ఎవో నజీర్‌లు ఉన్నారు.

## మహిళలభద్రతే షీ-టీం లక్ష్యం

-షీ టీం డివిజనల్ ఇంచార్జి తులసిరాం




విద్యార్థులు షీ టీంపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**నాగల్‌గిద్ద, జూలై 7, ప్రభాతవార్త:**
మహిళలభద్రతే లక్ష్యంగా షీ టీం పనిచేస్తోందని షీ టీం డివిజన్ ఇంచార్జి, ఎఎస్ తులసిరాం, కానిస్టేబుల్ చాంగ్రబాయి అన్నారు. మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం షీ టీంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తులసిరాం, చాంగ్రబాయి మాట్లాడుతూ విద్యార్థులపై వేధింపులు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే పోకిరీలను అరెస్టుచేసి చట్టపరమైనచర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. వేధింపులకు గురైన మహిళలు, విద్యార్థినులు 1098కు కాల్‌చేసి సహాయం అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా మానస బాధ్యతల స్వీకరణ

**రాయపోల్, జూలై 7, ప్రభాతవార్త:**
రాయపోల్‌మండల నూతన ఎస్సైగా సోమవారం మానస బాధ్యతలు స్వీ కరించారు. గతంలో ఈపోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులునిర్వహించిన రఘుపతి బదిలీపై గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు.తొగుట పోలీస్‌స్టేషన్‌లో ట్రైనీ ఎస్సైగా విధులు నిర్వహించిన మానస రాయపోల్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలోని ప్రజలంద రికీ అందుబాటులో ఉండి పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించేవారిపై చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎస్సైగా బాధ్యతలుచేపట్టిన మానసను వివిధపార్టీల నాయకులు, ప్రజా సంఘాలు తదితరులు ఘనంగా సన్మానించారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

--పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ చైర్మన్



ఎమ్మార్పీస్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం అబ్రహం మాదిగ, ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఆవిర్బావ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్, కవి గాయకులు దప్పు రమేష్‌లు హాజరై ఎమ్మార్పీస్ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జన్మదిన కేక్‌ను కట్ చేసి వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వర్గీకరణ ఉద్యమంలో ఆసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సిపిఐ, యంఐఎం, డిఎస్పీ పార్టీల నాయకులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్‌గౌడ్, మాజీ జడ్పీటిసి సభ్యులు రాందాస్, నాయకులు నర్సింలు, సుధీర్ బండారి, అత్తర్ అహ్మద్, జ్యోతి పండాల్, ప్రేమ్‌దాస్, మహేందర్, డిఎస్‌పి జిల్లా అధ్యక్షులు వరాల్ అరుంధతి సంగం, జైరాజ్, సుధాకర్, శివకుమార్, స్వామిదాస్, ప్రకాష్, గుంజోటి దేవదాస్, మోజెస్, జర్నలిస్టు ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ మాదిగ, నర్సింలు రాయికోటి, ఇజ్రాయెల్ బాబి, అజయ్, తుల్జారాం, కవేలి కృష్ణ, సుందర్, అనిల్, సుకుమార్, ప్రశాంత్, మధు, సురేష్, జైరాజ్ మాదిగ, నిర్మల్, టీంకు, మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

## కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలి

-జిల్లా కలెక్టర్ హైమావతి



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ హైమావతి

**హుస్నాబాద్ రూరల్, జూలై 7, ప్రభాతవార్త:**
హాస్టల్‌లలో విద్యార్థులకు కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. సోమవారం పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందరభంగా వారు మాట్లాడుతూ విద్యార్థు లకు నాణ్యమైన ఆహారపదార్థాలు మాత్రమే అందించాలని హాస్టల్‌లో కాలం చెల్లిన పదార్థాలు వాడకూడదన్నారు. స్టాక్‌రిజిస్టర్, అటెన్‌డెన్స్ రిజిస్టర్‌లను ప్రత్యేకంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎట్టిపరిస్థితిలో రుచికరమైన భోజనం అందించాలని, విధుల్లో ఆలసత్వం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు బాగాచదివి ఉన్నతస్థాయికి ఎదిగి కన్న తల్లిదం డ్రులకు చదువుకున్న పాఠశాలలకు మంచిపేరు తీసుకురావాలన్నారు.

## నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంత్

-ఎసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రశాంత్



హుస్నాబాద్ ఎసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ ప్రశాంత్

**అక్కన్నపేట, జూలై 7, ప్రభాతవార్త:**
అక్కన్నపేట నూతన ఎస్ఐగా చాతరాజు ప్రశాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా గతంలో విధులు నిర్వహించిన విజయ్‌భాస్కర్ బదిలీపై సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడంతో బదిలీలో భాగంగా ప్రశాంత్ అక్కన్నపేట ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఇందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించకుండా నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి వారికి కావాల్సిన న్యాయంపొందాలన్నారు.
అక్కన్నపేట ఎసిపిగా బాధ్యతలు స్వీకరించిన చాతరాజు ప్రశాంత్ సోమ వారం హుస్నాబాద్ ఎసిపి కార్యాలయంలో ఎసిపి సదానందం, సిఐ కార్యాల యంలో సిఐ కోండ్ర శ్రీనివాస్‌లను వేరువేరుగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈసందర్భంగా ఎసిపి నూతనంగా బాధ్యతలు తీసుకున్న ప్రశాంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## సైబర్‌నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**సిద్దిపేట అర్బన్, జూలై 7, ప్రభాతవార్త:**
సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట రూరల్ మండలం చింతమడక బ్యాంక్ మేనేజర్ సునీల్‌కుమార్ సూచించారు. మండల పరిధిలోని మాచాపూర్‌లో సోమవారం సైబర్ నేరాలపై బ్యాంకు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో క్యా షియర్ ప్రేమ్‌కుమార్, మహేష్, ఏజెంట్ స్రవంతి, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజ్ఞాపూర్‌లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావదినోత్సవం

**గజ్వేల్, జూలై 7, ప్రభాతవార్త:**
ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావదినోత్సవ వేడుకలను గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్‌సమీపంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎంఈఎఫ్ మండలాధ్యక్షుడు సల్లశ్రీనివాస్ ఆవిష్కరించారు. మంద కృష్ణమాదిగ జన్మదినంసందర్భంగా అంబేద్కర్‌సంఘం, జైభీమ్‌యూత్‌ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేశారు. కార్యక్రమంలో సల్ల శ్రీనివాస్, డాకని బిక్షపతి, గుండ్ర నర్సయ్య, సాయిలు, ఈదుగాని శివులు, భూమని రాములు, దుర్గయ్య, సత్తయ్య, మల్లేశం, డాకని నర్సింగరావు, ప్రభు, బలరాం, దుర్గి రాజు, రామచంద్రం, పోచయ్య, ప్రవీణ్, నాగరాజు, డాకని ప్రవీణ్ పాల్గొన్నారు.

## దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు

-హెచ్చరించిన బర్దీపూర్ ఆశ్రమ ఉత్సవకమిటీ చైర్మన్



మాట్లాడుతున్న బర్దీపూర్ ఆశ్రమ ఉత్సవకమిటీ చైర్మన్, సభ్యులు

**ఝరాసంగం, జూలై 7, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలోని శ్రీదత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి (అప్పగారు) దుష్ప్రచారంచేస్తే సహించేదిలేదని ఉత్సవకమిటీ చైర్మన్ రమేష్ పాటిల్, సభ్యులు బి.కృష్ణ, జి.నరసింహులు, జి.నాగన్నపాటిల్, కెశ్రీనివాస్, బి మల్లన్న అమృతయ్యస్వామిలు హెచ్చరించారు. సోమవారం ఆశ్రమంలో చైర్మన్‌సభ్యులతోకలిసి మాట్లాడుతూ మునిపల్లి మండలం బుదేరా శివారులోని సర్వేనంబర్ 30/73కు అప్పగారికి సంబంధం లేదని పేర్కొన్నారు. అప్పగారు ఇప్పటి వరకు ఎవరినీ దూషించిన దాఖలాలు లేవని, లేనిపోని ప్రచారం చేస్తే తగనమూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. బుదేరా గ్రామానికి చెందిన రమేష్‌యాదవ్ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నట్లు ఆవేదన వ్యక్తంచేశారు. రమేష్‌యాదవ్, సరస్వతి, రాజలింగం, జగన్‌లపై చట్టరీత్యా కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పరువు నష్టం దావా వేస్తామన్నారు.

## హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి



హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

**నర్సాపూర్, జూలై 7, ప్రభాతవార్త:**
మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీష్‌రావును సోమవారం హైదరా బాదులోని ఆయన స్వగృహంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌లు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే హరీష్‌రావును కలిశారు. ఈసందర్భంగా వారు నర్సాపూర్ మున్సిపల్‌లో నెలకొన్న సమస్యలు అభివృద్ధి తదితరసమస్యల గురించి మాజీమంత్రి హరీష్ రావుకు వివరించారు. నర్సాపూర్ మున్సిపల్ అభివృద్ధికి నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి విన్నవించి తనవంతు కృషిచేస్తానని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**చేర్యాల, జూలై 7, ప్రభాతవార్త:**
ఇటివల ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని జనగామ డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరామర్శించారు.సోమవారం హైదరాబాద్‌ని తన నివాసంలో ప్రతాప్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్యేను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పూర్మ ఆగంరెడ్డి,పాల లక్ష్మీనారాయణ, కాశెట్టి ఉపేందర్,దాసరి శ్రీకాంత్, బందిగా రాకేష్ కృష్ణ, అందెనాని బాబు, నిమ్మతి మహేందర్‌రెడ్డి, రంగు శివశంకర్, తాటికొండ సదానందం తదితరులు ఉన్నారు.

## అధిక చార్జీలు వసూలుచేస్తే కఠిన చర్యలు

**కొల్చారం, జూలై 7, ప్రభాతవార్త:**
మీసేవ నిర్వాహకులు వినియోగదారుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి హెచ్చరించారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలంలోని మీసేవ నిర్వాహకులు వినియోగదారుల నుంచి ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ తదితర సేవల కోసం అధిక చార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఎక్కువ చార్జీలు వసూలు చేస్తే వినియోగదారులు అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. మీసేవ నిర్వాహకులు అక్రమాలకు పాల్పడినట్లయితే సమాచారం అందించాలని ఆయన అన్నారు.

# పనిగంటల పెంపు జివో నెంబర్ 282ను రద్దుచేయాలి

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు



విలేకరులతో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు తదితరులు

**నర్సాపూర్, జూలై 7, ప్రభాతవార్త:**
పనిగంటల పెంపు జీవో నెంబర్ 282ను వెంటనే రద్దుచేయాలని సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో జివో కాపీతో నిరసనవ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ తెలంగాణ దుకాణాలు స్థాపనల చట్టం 1988లో సెక్షన్ 16,17కి సవరణ చేస్తూ 8 గంటల పనిదినాన్ని 10గంటలకు పెంచుతూ జూలై 5న జివోనెంబర్282ను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విడుదలచేసిందని అన్నారు. దీనిద్వారా పనిదినా న్ని చట్టబద్ధంచేసిందని అన్నారు. ఈజివో పెట్టు బడి దారులకు, కార్పొరేట్‌సంస్థల ప్రయోజనాలు లాభాలకోసమే ఉద్దేశించబడిందని అన్నారు. ఈ జివో అమలయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడీకి గురవుతారని ఆయన మండిపడ్డారు. జివోలో 10 గంటల పనిదినం అని చెబుతూ వారంలో 48 గంటల పనిదినం మించరాదని పేర్కొన్నది. అదే సందర్భంలో ఓవర్‌టైం ప్రతి మూడునెలలకు 144 గంటలకు మించకుండా ఉండాలని తెలిపిందని అన్నారు. ఈ జివోద్వారా సులభతర వ్యాపారులకు దోహదపడుతుందని రాష్ట్రప్రభుత్వం చెబుతుంది అన్నారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతుంది తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలను చేకూర్చదని అన్నారు. సంస్కరణల పేరుతో కేంద్రప్రభుత్వం ఇప్పటికి 29రకాల కార్మికచట్టాలను రద్దుచేసి వాటిస్థానంలో 4లేబర్‌కోడ్‌లను అమలుచేస్తున్న సందర్భంలో ప్రతిపాదించిన10గంటల పనిదినాన్ని రాష్ట్రప్రభుత్వం జివోనెంబర్ 282రూపంలో ముందుకుతీసుకురావడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్రప్రభుత్వం దీన్నిరద్దుచేయాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్దయెత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో నాగభూషణం, గోవ ర్ధన్, యాదగిరి, అశోక్, కుమార్ పాల్గొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్‌లపై ఆందోళన...



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బాధితులు

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 7, ప్రభాతవార్త:**
రామాయంపేట పట్టణంలోని మల్లికార్జున పెద్దమ్మ దేవాలయాలతో పాటు బీడీకార్మికులకు అమ్మినభూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్‌చేస్తూ సొమ్ముచేసుకుంటున్న వ్యక్తిపై చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యాదవసంఘం, ముదిరాజ్‌సంఘం బీడీకార్మికులు కదంతొక్కారు. సోమవారం దుర్గమ్మ గుడి నుండి పెద్ద ఎత్తున వందలాదిమంది బైక్ ర్యాలీ చేపట్టారు. శీలం సుభాష్ రెడ్డి దేవాలయాలకు సంబంధించిన భూమిని చూపించి మున్సిపల్ కార్యాలయంలో పొందిన అక్రమ అనుమతులను రద్దు చేయాలని ఫిర్యాదు చేశారు. అక్కడినుండి తాసిల్దార్ కార్యాలయం చేరుకుని ధర్నాకు దిగారు. శీలం సుభాష్ రెడ్డి అనే వ్యక్తి 1597 సర్వే నెంబర్లలో అమ్మిన భూములకు తిరిగి రిజిస్ట్రేషన్ చేస్తున్నాడని బీడీ కార్మికులు ప్రభుత్వం నుండి పట్టాలు పొందిన వారిని బెదిరింపులకు గురిచేస్తూ లక్షలది రూపాయలు తీసుకుంటూ ప్రభుత్వం అందజేసిన పట్టా భూములకు రిజిస్ట్రేషన్ చేస్తున్నాడని అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో సుభాష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ బాలరాజుకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం, ముదిరాజ్ సంఘం నాయకులతోపాటు బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వభూమిని కబ్జాచేసిన ప్రజాప్రతినిధిపై చర్యలు తీసుకోవాలి

-రాంపూర్ గ్రామస్థులు...




తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రాంపూర్ గ్రామస్థులు

**కొల్చారం, జూలై 7, ప్రభాతవార్త:**
ప్రభుత్వభూమిని కబ్జాచేసిన ప్రజాప్రతినిధిపై చర్యలు తీసుకోవాలని రాంపూర్ గ్రామస్థులు కోరారు. కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధి భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ప్రభుత్వభూమిని అక్రమంగాకబ్జాచేసి, దర్జాగాసాగుచేస్తున్న ప్రజాప్రతినిధి పై చర్యలు తీసుకోవాలని కొల్చారం మండలపరిధిలోని రాంపూర్ గ్రామస్థులు, గ్రామయువకులు సోమవారం కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస్‌చారికి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు నెల్లి రాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొల్చారంమండలం రాంపూర్ గ్రామశివారులో సర్వేనంబర్ 373లో 6ఎకరాల ప్రభుత్వభూమితోపాటు రెండుకుంటలను రాంపూర్‌గ్రామానికి చెందిన ప్రజాప్రతినిది ఆక్రమించా దని గతంలో గ్రామస్థులు ఫిర్యాదుచేశారు.అప్పట్లో రెవెన్యూ అధికారులు వ్యవసాయ పొలంతోపాటు రెండుకుంటల్లో ఇది ప్రభుత్వభూమి అనిసైన్ బోర్డులుపెట్టారు. అయితే తాజాగా ఆదివారం ప్రజాప్రతినిధి వ్యవసాయ భూమిలోసాగుచేస్తుండగా గ్రామస్థులు అడ్డుకునేప్రయత్నంచేసి ఫోటోలు, వీడియోలు తీశారు. అయితే సదరు ప్రజాప్రతినిధి తమపై దౌర్జన్యానికి పాల్పడ్డాడని గ్రామయువకులు, గ్రామస్థులం వెళ్లి తహసీల్దార్ శ్రీనివాస్ చారికి ఫిర్యాదు చేశామన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు నెల్లి రాజు, జంగిటి పోచయ్య, విఠల్‌రెడ్డి, సోమశేఖర్, రమేష్, ప్రశాంత్, గురు ప్రసాద్, అనిల్, ప్రదీప్, ముత్యం, గ్రామ యువకులు, గ్రామస్థులు, తదితరులు ఉన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు

-నూతన ఎస్ఐ బోయిని సౌజన్య

**బెజ్జంకి, జూలై 7, ప్రభాతవార్త:**
శాంతిభద్రతలకు విఘాతంకలిగిస్తే ఎంతటివారైనా సరే ఉపేక్షించేది లేదని చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ బోయిని సౌజన్య అన్నారు. సోమవారం బెజ్జంకి పోలీసుస్టేషన్ నూతన ఎస్ఐగా సౌజన్య బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ శాంతి భద్రతలపరిరక్షణ, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడా నికి మండలప్రజలు పోలీసులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలన్నారు. అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. అనంతరం నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సౌజన్యకు పోలీసుసిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతంపలికారు.

## హత్య కేసును ఛేదించిన గౌరారం పోలీసులు



నిందితుని వివరాలు తెలుపుతున్న సిఐ మహేందర్‌రెడ్డి

**వర్గల్, జూలై 7, ప్రభాతవార్త:**
వర్గల్ మండలపరిధిలోని వేలూర్‌గ్రామంలో గతశనివారం జరిగిన హత్య కేసును గౌరారం పోలీసులు రెండురోజుల్లో ఛేదించారు. సోమవారం గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వేలూరుగ్రామానికి చెందిన రాయన్న నర్సయ్య(65)అనే రైతు ను శనివారంసాయంత్రం గుర్తుతెలియనివ్యక్తులు తనపొలంవద్ద దారుణం గాహత్య చేయడంతో గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి కేసు నమోదుచేసు కొని సిబ్బందితోకలిసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామసమీపంలో ఉన్న సిసికెమెరాలతోపాటు పలువిధాలుగా విచారణ జరిపి నర్సయ్య హత్యకు కారణమైన చింతకింది రాజు(39)ని అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. రాయన్న నర్సయ్య, చింతకింది రాజులమధ్య గతంలో భూమి విషయంలో గొడవలు జరిగాయని, కాగా, శనివారం నర్సయ్య తనపొలం లో పచ్చగడ్డి ఎందుకువేశావని రాజును బూతులుతిట్టడంతో కోపంతో రాజు నర్సయ్య మెడపై, తలపై పారతోకొట్టడంతో అక్కడికక్కడే చని పోయినట్లు తెలిపారు. నిందితుడు రాజు హత్యానేరం ఒప్పుకోవడంతో అరెస్ట్‌చేసి రిమాండ్‌కుతరలించినట్లు తెలిపారు. ఈకేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితుని పట్టుకున్న ఎస్ఐ కరుణాకర్‌రెడ్డిని, సిబ్బందిని సిఐ మహేందర్‌రెడ్డి అభినందించారు.

## ప్రమాదవశాత్తు బాలిక మృతి

**పటాన్‌చెరు, జూలై 7, ప్రభాతవార్త:**
ప్రమాదవశాత్తు బాలిక మృతిచెందిన సంఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌పరిధిలో చోటుచేసుకుంది. పటాన్‌చెరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు మండలం చిట్కుల్‌గ్రామానికి చెందిన నరసింహ చారి కూతురు సహస్ర(9) ఆదివారం ఇంట్లో తల్లిదండ్రులులేని సమయం లో ఆమెతమ్ముడు గణేష్‌ఈశ్వర్, ఆమె టవల్‌తో ఆడుకుంటున్నారు. సహస్ర చెక్కస్టూల్‌పైకి కరెంట్‌లేని సమయంలో ఫ్యాన్ రెక్కకు టవల్‌కట్టి మెడకుచుట్టుకొని ఆడుకుంటుంది. వెంటనే కరెంట్‌రావడంతో ఫ్యాన్ తిర గడంతో టవల్‌చుట్టుకుపోవడంవల్ల ప్రమాదావశాత్తు బాలిక చనిపోయింది. ఈమేరకు బాలికతండ్రి నరసింహచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.